ANDHRA BHOOMI Regd. No [illegible]
SECUNDERABAD. ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office Three Lines—72126
Phone Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

పంపుటి : 15 పంచిక 346 * సికింద్రాబాద్ 18-9-1975 గురువారం * 6 పేజీలు 25 పైసలు

INFORMATION CENTRE (ANDHRA PRADESH) HYDERABAD

113534

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాజువల్ 249 సెం.మీ. వరకు సెం మీ 18 4.40
కంట్రాక్టు 250 సెం.మీ. 12 శాతం 3.80
కంపెనీ బెండ్లు, కోర్టు నోటీసులు 5.50
కంపెనీ ఆర్థికపత్రాలు సెం.మీ. 4.40
క్యాజువల్ క్యాజువల్ 88.00
కంట్రాక్టు 120 క్యాన్సల్స్ 12 శాతం 27.50
(వర్తించి 20% అదనం)
వివరాలకు :— ఆడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సుగుణ మోటార్సుఅండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్ 74803
SUGUNA
నకిలీలనుచూసి మోసపోకండి
దిసన్‌ఫ్రింటింగ్‌వర్కింగ్‌కంపెనీ
138, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్-3

ప్రమోషన్లద్వారా భర్తీచేసే ఉద్యోగాల్లో హరిజనులకు రిజర్వేషన్లు పెంచాలి

ప్రధాని అధ్యక్షతవహించినఉన్నతాధికార సంఘం సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 (యు ఎన్.ఐ)

ప్రభుత్వ ఉద్యోగాలలో ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీచేయడంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అభ్యర్థుల రిజర్వేషన్‌ను పెంచాలని ప్రధాని అధ్యక్షతన నేడిక్కడ సమావేశమైన ఉన్నతాధికార సంఘం నిర్ణయించింది.

ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆయాగ్రేడ్ల ఉద్యోగాల ఖాళీలో నేరుగా నియమితులైన వారి సంఖ్య 50 శాతం కన్న తక్కువ ఉన్నప్పుడు మాత్రమే ప్రమోషన్లద్వారా ఖాళీని భర్తీ చేయడంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారి రిజర్వేషన్‌లను అమలు చేయడానికి అవకాశం కలుగుతున్నది. నేడు ఉన్నతాధికార సంఘం తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయవలసిన ఖాళీలు మొత్తంఖాళీలో మూడవవంతు మాత్రమే ఉన్నప్పటికీ రిజర్వేషన్లను యథాతథంగా అమలు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఉద్యోగాలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థుల నియామకానికి సంబంధించిన వివరాలను సమీక్ష చేసిన ఈ సమావేశానికి కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హోంశాఖ సహాయమంత్రి, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వ్యవహారాల కమిషనర్ శ్రీ ఓ.ఎం.మెహతా హాజరైనారు.

షెడ్యూల్డు కులాలు, తెగుల పిల్లలకు విద్య, వైద్య, సాంకేతిక కళాశాలల్లో సీట్లు కేటాయించేయాలని, పుస్తక బ్యాంకులను నెలకొల్పాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.

స్వీపర్లుగా పనిచేసే వారి పదవులను తప్పనిసరిగా బదలాయించాలని ఈ సమితి సిఫారసు చేసింది.

షెడ్యూల్డు కులాల, తెగుల వారికి రిజర్వేషన్‌ల విషయంలో నిబంధనలను అక్షరాలా అమలు చేయాలని, ఒకవేళ అర్హులైన అభ్యర్థులు దొరకనిపక్షంలో ఉన్న వారిలోనే తగినవారిని ఎంపిక చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు పంపాలని ఈ కమిటీ పభుత్వాలకు తెలియజేశారు.

ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ ఉద్యోగాలలో కూడా ఈ రిజర్వేషన్లు అక్షరాలా తూ.చ. అమలు చేయాలని ఈ కమిటీ సూచించింది.

అల్యూమినియం పరిశ్రమకు ప్రాధాన్యం
మంత్రి పాయ్ వివరణ

మదురై సెప్టెంబర్ 17 (యు. ఎన్. ఐ)

విద్యుత్ సరఫరాలో తీవ్రమైన కోతల వల్ల అల్యూమినియం పరిశ్రమ గత సంవత్సరం ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగించుకో లేక పోయిందని అందువల్ల 35 కోట్ల రూపాయల మేరకు నష్టం వచ్చిందని ఏద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీ పాయ్ అన్నారు.


ఏర్పాటువల్ల 30 శాతం ఖర్చు తగ్గుతుందని ఆయన అన్నారు.

ఎమ్మూత్ర పత్రికం క్రిందగాని 20 సూత్రాల పత్రికం క్రిందగాని చేనేతరంగం ఆధిపత్యానికై ప్రభుత్వం ఇంతవరకు విడుదలను కేటాయించలేదని ఆయన అన్నారు.

పిడుగుపాటుకు ఒకరి మృతి

పిఠాపురం, సెప్టెంబర్ 17

కొత్తపల్లపర పిడుగుపాటుకారణంగా విన్న ఒకరు మరణించారు. ఒక స్త్రీ గాయపడినది. ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు.



పార్శ్వికోమక భద్రతపై తెలుగులో సర్వీహిస్తున్న కోర్సుకు ఈ నెల 16న రాష్ట్రీకార్యక్రమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. సభకు అధ్యక్షత వహించిన చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులును, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్ స్పెక్టరు శ్రీ కె. నరసింహారాజును ఈ చిత్రంలో చూడవచ్చు

కృష్ణాజలాలపై అర్స్‌తో వెంగళరావు చర్చలు

బెంగళూరు, సెప్టెంబరు 17

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడికి వచ్చి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌తో కృష్ణానదీజలాల్లో ఆరియు రాష్ట్రాల మధ్య వాటాలను గురించిన వివిధ అంశాలపై చర్చించారు.

నేటి సాయంత్రం శ్రీ వెంగళరావు బెంగళూరు నుంచి పెనుగొండకై ఆ ప్రాంతంలో వరద ముంపునకు గురైన ప్రాంతాలను సందర్శించారు.

ఆయన రేపు బెంగళూరు తిరిగివచ్చి సాయంత్రం విమానంలో హైదరాబాద్ తిరిగి వస్తారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్‌తో కూడా శ్రీ వెంగళరావు చర్చలో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

నదీ జలాల వివాదంలో అపరిష్కృతంగా ఉన్న అంశాలను ట్రిబ్యునల్‌తో సంబంధంలేకుండా సామరస్యంతో పరిష్కరించుకోవడానికి ఈ చర్చలు జరుపుతున్నాడు.

మూడు దేశాలకు సమితి ప్రభుత్వం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 17 (ఎ. పి.)

మొజాంబిక్, కేప్‌వర్డే సావోటోమ ప్రిన్సిపీ దీవులకు సెప్టెంబర్ 17 ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణం లభించినది. దీనితో 138 మంది సభ్యులుగల ఐక్యరాజ్యసమితి సభ్యత్వం 141కి పెరిగింది.

ఇటీవలకాలంవరకు పోర్చుగీస్ వలసాలనలో ఉన్న ఈమూడుదేశాలకు జనరల్ అసెంబ్లీ సమావేశాల ప్రారంభంరోజున సభ్యత్వం లభించింది.

లిస్బన్‌లోని మితవాద ప్రభుత్వంలో వ్యతిరేకంగా 1974 ఏప్రిల్‌లో జరిగిన తిరుగుబాటు కారణంగా విదేశీ స్వాతంత్ర్యం లభించినది.

పాపువాన్యూగినీ దరఖాస్తు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 17 (ఎ. పి.)

పాపువాన్యూగినీ మొన్న రాత్రి స్వతంత్ర రాజ్యంగా అంతరించిన సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో 142వ సభ్యత్వం పొందాలని దరఖాస్తు చేసినట్లు ఐక్యరాజ్యసమితి అధికారులు ప్రకటించి తెలియజేశారు.

పాపువాన్యూగినీ ప్రధాని మైకేల్ సోమారే ఈ దరఖాస్తును కేబుల్ ద్వారా పంపినట్లు ఆయన చెప్పారు.

ఈజిప్ట్-ఇజ్రేల్ ఒప్పందం వమ్ము చేస్తే సహించం
కిసింజర్ హెచ్చరిక

సినిసిన్నాటి. (టిషియో) సెప్టెంబర్ 17 (ఏ.పి.)

ఈజిప్ట్-ఇజ్రేల్ దేశాలమధ్య కొత్తగా కుదిరిన శాశ్వతాలిక ఒప్పందాన్ని ఇతర దేశాలేవైనా వమ్ము చేయడానికి ప్రయత్నిస్తే, అమెరికా సహాయంలోదవిఅమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ స్పష్టంగా రష్యామీద ఉద్దేశించి విన్న ఒక హెచ్చరిక చేశారు.

ఏర్పాటయిన [illegible] వ్యతిరేకంగా ఏదో లబ్ధి పొందడమనే స్వలాభాపేక్ష అమెరికాకు లేదని, భవిష్యత్తులో అక్కడ పెద మొత్తంలో మందులు విసరడానికి ఇవ్వడానికి బయిలాటికర్ ఇవాన్స్ కూడా ముందుకు వచ్చినదని శ్రీరామమల్లు చెప్పారు. నకిలీ మందుల తయారీని అరికట్టడంలో ప్రభుత్వంతో సహకరించాలని (మిగతా 2వ పేజీలో)

వచ్చే సంవత్సర ప్రణాళికకు వనరుల సమీకరణ అవకాశాలపై పరిశీలన

కీలక రంగాలలో వినుమా ఇతర పథకాల పెట్టుబడులు తగ్గించే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (పి. టి. ఐ.)

ఐదవ ప్రణాళికలో మూడవ సంవత్సరం-1976-77 వార్షిక ప్రణాళిక పెట్టుబడి మొత్తాన్ని ప్రాధాన్యతలను నిర్ణయించడానికై ప్రణాళికా సంఘము, ఆర్థిక మంత్రిత్వశాఖ రాష్ట్రాల వనరుల ఎరిస్థితిని మదింపు చేస్తున్నది.

దేశంలోని, విదేశాలనుండి లభ్యమయ్యే ఆర్థిక వనరులు, ప్రపంచ వ్యాప్తంగాను దేశంలోనుఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, మొత్తం ఐదవ ప్రణాళికా లక్ష్యాలను గూర్చికూడా ప్రణాళికా సంఘం పునఃపరిశీలనచేస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన ఆర్థిక ప్రణాళికతో సహా కీలక రంగంలోని పరిశ్రమలలోను వ్యవసాయ రంగంలో ఉత్పత్తులు పెంచడానికిగాను వర్తమాన సంవత్సర ప్రణాళిక పెట్టుబడులు పెంచే విషయమై వ్యవసాయ మంత్రిత్వశాఖ, ఇందన శాఖ పీటిపని తుల శాఖలో కూడా ప్రణాళికా సంఘం చర్చలు జరుపుతున్నది. వచ్చే సంవత్సరం వార్షిక ప్రణాళికలో ఈ కార్యక్రమంలో ఆధిక భాగాన్ని చేర్చుకాదు. ఐతే దీనిలో రాష్ట్రాలు అమలు చేయవలసినదే ఎక్కువగా ఉన్నది.

రాష్ట్రాల వనరుల పరిస్థితిని మదింపు చేసిన అనంతరం వచ్చే సంవత్సరపు ప్రణాళికా రూపకల్పనకు గాను ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శక సూత్రాలను జారీ చేస్తుంది.

వార్షిక ప్రణాళికపై అధికార స్థాయిలో చర్చలు ఈనెల 22 నుంచి ప్రారంభమై అక్టోబర్ నెలాఖరు వరకు జరుగుతాయి. ప్రణాళికా సంఘం శ్రీనెంబర్ చివరి వారం నుండి ముఖ్యమంత్రులతో చర్చలు జరుపుతుంది. ఈ సంవత్సర అంతంలోగా ప్రణాళిక ముసాయిదారచన పూర్తవుతుంది. జాతీయాభివృద్ధి మండలి సమావేశం ఆ తరువాత జరుగుతుంది.

ప్రణాళికా లక్ష్యాలలో స్వల్పమైన మార్పులు, కొద్ది బాట్లు తప్పకపోయినప్పటికీ, గత సంవత్సర కాలంలో సాధించిన ధరల స్థిరీకరణ, అదికోత్పత్తి, ద్రవ్యోల్బణ వేగాలు అదువులో పెరిగిన ప్రణాళికలో పెరుగా మార్పుల అవసరంలేదని ప్రణాళికా సంఘం భావిస్తున్నది.

విదేశీ గడియారాలు వ్యాపారంలో పట్టివేత

మద్రాసు, సెప్టెంబరు 17

మద్రాసులోని మీనం బాకం విమానాశ్రయంలో ఎనిమిది వేల రూపాయలు విలువచేసే విదేశీ గడియారాలను సింగపూర్‌కు చెందిన ఒక వ్యక్తి మండి కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

వరదబాధితులకు డాక్సన్ లేబొరేటరీ 25వేల విలువ మైనమందుల విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 17

వీహార్, ఒరిస్సా వరద బాధితులకు సహాయార్థం నగరంలోని ఒక మందుల తయారీ కంపెనీ 25 వేల రూపాయల విలువగల మందులు, ఇంజెక్షన్లను విరాళంగా ఇచ్చినది.

డాక్సన్ లేబొరేటరీస్ తరపున ఆరోగ్య మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడీ మందులను సహాయక కమిటీ పోషకులు, కార్మిక మంత్రి శ్రీటి. అంజయ్యకు అందచేసారు.

శ్రీ అంజయ్య ఈ సందర్భంలో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 27 సంవత్సరాలైనా, వరదలు చర్మవ్యాధి కాటకసీతులు దేశాన్ని పీడ్చుకుతినడంచేత కరువులో, పీటి నివారణకు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ పరిశ్రమ ఇచ్చినందుకు డాక్సన్ లేబొరేటరీని శ్రీ అంజయ్య అభినందించారు. అనేక పరిశ్రమలో కార్మికులు ఒకరోజు వేతనం చొప్పునగా ఇవ్వడానికి అంగీకరిస్తూ ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు.

నగరంలో బాధితులను గూర్చి ప్రచారం, ప్రతిపంపత్యేం నగరానికి వరిచి ప్రమాదం రాకుండా నివారించడానికి ఏదో ఒకటి చెయ్యాలని, బాధితులకు తక్షణ సహాయం అందించి శ్రీ అంజయ్య అన్నారు.

వరద బాధితులకోసం ప్రధాని సహాయ నిధికి పెద మొత్తంలో మందులు విసరడంగా ఇవ్వడానికి బయిలాజికల్ ఇవాన్స్ కూడా ముందుకు వచ్చినదని శ్రీరామమల్లు చెప్పారు. నకిలీ మందుల తయారీని అరికట్టడంలో ప్రభుత్వంతో సహకరించాలని (మిగతా 2వ పేజీలో)

పార్లమెంటు చట్టం చేయవచ్చుకాని న్యాయాధికారాన్ని వినియోగించరాదు

సుప్రీంకోర్టులో శాంతిభూషణ్ వాదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

రాజ్యాంగ నిర్మాణ పద్ధతిపై న్యాయాధికారాలను కోర్టులనుండి మరో పద్ధతిగానికి మార్చవచ్చుసుకాని ఆ అధికారాన్ని తానే వ్యయంగా వినియోగించ జాదని శ్రీరాజ్ నారాయణ్ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ సుప్రీమ్‌కోర్టులో తన వాదాన్ని కొన సాగిస్తూ అన్నారు.

పార్లమెంటు సభ్యత్వానికి ప్రధాని ఎన్నికను సవాల్ చేయడానికి వీలైనదిసార్ల పెంటు చట్టంచేయవచ్చు కానిన్యాయాధికారాన్ని వినియోగించడంటాలము అని ఆయన అన్నారు.

ప్రధాననాయమూర్తి అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ రాజ్యాంగ నిర్మాణ సంస్థ సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తి గలది కాదని, ఆఅధికారంప్రజలదని రాజ్యాంగ సంస్థయి దతం చేసిన అధికారం లేదని రాజ్యాంగాన్ని సవరించడానికి మాత్రమే పరిమితమని ఆపరిమితికి లోబడి మాత్రమే అది వ్యవహరించాలని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

పార్లమెంటు తన విధ్యాలను కోర్టు విచారణ పరిధికి రాకుండా 186వ అధికరణాన్ని సవరించిందంటూ అని శ్రీ వై. పి. ఎంద్రచూడ్ ప్రశ్నించగా అవి సవరణ ద్వారా రాజ్యాంగ ప్రాతిపదికమీ ఎంతవరకుమార్పుచేస్తుంది అనే అంశంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

ఒక సందర్భంలో న్యాయమూర్తి శ్రీ మాథ్యూ శ్రీ శాంతిభూషణ్ చెప్పినదానితో విన్నాభిప్రాయం వెలిబుచ్చుతూ అన్ని అంశాలనెనకూడా చట్టాలుచేసే అధికారం ప్రభుత్వానికున్నవిసి పోలేము. రక్షణ, విదేశాంగ విధానం మాత్రమే ప్రభుత్వ అజమాయిషీలోగల అంశాలనే పూర్వ అభిప్రాయం ఈ నాడు లేదని అన్నారు.

పార్లమెంటు సభ్యత్వానికి ప్రధాని ఎన్నికను సవాల్ చేయడానికి వీలైనదిసార్ల పెంటు చట్టంచేయవచ్చు కానిన్యాయాధికారాన్ని వినియోగించడంటాలము అని ఆయన అన్నారు.

ప్రధాననాయమూర్తి అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ రాజ్యాంగ నిర్మాణ సంస్థ సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తి గలది కాదని, ఆఅధికారంప్రజలదని రాజ్యాంగ సంస్థయి దతం చేసిన అధికారం లేదని రాజ్యాంగాన్ని సవరించడానికి మాత్రమే పరిమితమని ఆపరిమితికి లోబడి మాత్రమే అది వ్యవహరించాలని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

పార్లమెంటు తన విధ్యాలను కోర్టు విచారణ పరిధికి రాకుండా 186వ అధికరణాన్ని సవరించిందంటూ అని శ్రీ వై. పి. ఎంద్రచూడ్ ప్రశ్నించగా అవి సవరణ ద్వారా రాజ్యాంగ ప్రాతిపదికమీ ఎంతవరకుమార్పుచేస్తుంది అనే అంశంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

ప్రధాననాయమూర్తి అడిగినప్రశ్నకు ఎంతవరకుమార్పుచేస్తుంది అనే అంశంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ దసరానాడు ప్రారంభం

1974 సంవత్సరపు అవార్డుల ప్రదానం
ఆనాడే జరుగుతుందని మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 17

అక్టోబర్ 14వ తేదీ విజయదశమినాడు ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ అభివృద్ధి కార్పొరేషన్ ఆవరిస్తుంది.

రాష్ట్ర ఫిలిమ్ అవార్డుల ప్రదానోత్సవం కూడా అదే రోజున జరుగుతుందని ఆర్థిక సమాచార శాఖల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు వార్తికా ప్రతినిధులకు చెప్పారు.

కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి శ్రీ వి. సి. శుక్లాను ఈ కార్పొరేషన్‌కు ప్రారంభోత్సవం చేసి, అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించినట్టు ఆయనచెప్పారు.

నాణ్యతగల చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడం, ఫిలిమ్ స్టుడియోల నిర్మాణానికి సినిమా థియేటర్లు నాలుగాల థియేటర్ల నిర్మాణానికి సహాయం చేయడం డాక్యుమెంటరీలు న్యూస్‌రీళ్ళ నిర్మాణం ఈ కార్పొరేషన్ లక్ష్యాలు.

శ్రీ ఆక్కినేని నాగేశ్వరరావు, శ్రీ ఎన్.టి. రామారావు నగరంలో నిర్మిస్తున్న ఫిలిమ్ స్టుడియోలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినదని ఆయన చెప్పారు. స్టుడియో నిర్మాణం వ్యయం ఎంతైనప్పటికీ, రెండు ప్లోర్లులతో నిర్మించే స్టుడియోలకు 25 లక్షల వంతున ఆర్థిక సహాయం అందిస్తారని ఆయన చెప్పారు.

(మిగతా 2వ పేజీలో)

స్టుడియో యజమానులకు రాష్ట్రప్రభుత్వం సలహా ఇచ్చినదిసి. స్టుడియో నిర్వహణ వ్యయం క్రింది ఖరుల్కీల రూపాయలు ఋణ సహాయం ఇవ్వాలని స్టుడియో యజమానులు కోరారని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఏసోరం వన్నులో ఏరుశాతంమొత్తాన్ని ఈ కార్పొరేషన్ నిధికి కేటాయిస్తారు. ఫిలిమ్ ప్రదర్శన పొకర్యాలు లేనిచిన్న పట్టణాలలో మినీ థియేటర్ల నిర్మాణానికి ఈ నిధి నుండి సహాయం అందిస్తారు. దీని నిర్మాణానికి నుమారుగా ఆరు లక్షలు ఖర్చు కాగలదని అంచనా. దీనిలో మూడవవంతు మొత్తాన్ని పెట్టేటు పార్టీలే భరించాలి. ఫీమా సంస్థ, లేక బ్యాంకు పూర్ మూడవవంతు సొమ్ము ను ఈ కార్పొ

కరీంనగర్ ప్రాంతంలో స్వల్ప భూకంపం

హైదరాబాదు, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

కరీంనగర్ ప్రాంతంలో సోమవారం నాడు స్వల్పంగా భూమి కంపించినట్లు ఇక్కడి జాతీయ భూకంప పరిశోధన సంస్థ తెలియజేసింది. ఈ ప్రాంతంలో భూకంపం రావడం ఇది మొదటిసారి అని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పంచాంగం

గురువారం-సెప్టెంబరు 18

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షసనామ సంవత్సర భాద్రపదశుక్లత్రయోదశీ మధ్యాహ్నం గం. 12-32 ని॥ వరకు తదుపరి చతుర్దశీ ధనిష్ఠ ఉదయం గం. 11-24ని॥ వరకు తర్వాత శతభిషం పర్వం సాయంత్రం గం. 7-28 ని॥ నుండి గం.9-16 ని॥ వరకు.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకు గృహ వసతియందు మధ్యము లకు వ్యయాగమములకు శుభము

మధ్యాహ్న పాయం సమయమునందు వ్యాపారపు ఒప్పందములకు గృహములు భూములు కొనుగోలు చేయుటకు ఆహారంగ వస్తులకు శుభము.

వ్యాపారరంగం:- పెండి, బంగారము వస్త్రాలు. షేర్ల ధర హెచ్చును. నూనెలు. నూనెగింజలు ప్రత్తి, జనపార యుద్ధభీతిమెుగాపుంచిమ.

ఆంధ్రభూమి

గురువారం, సెప్టెంబర్ 18

ప్రగతి సమీక్ష

ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలును రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షించడానికి ఏర్పాటైన కమిటీ మంగళవారంనాడు హైదరాబాద్‌లో సమావేశమైనది:- ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు అధ్యక్షత వహించారు:- కార్యక్రమం అమలులోఇంతవరకూ సాధించిన ప్రగతిపట్ల సంతృప్తి వెల్లడించారు:- ముఖ్యంగా బియ్యం ప్రొక్యూర్‌మెంట్ విషయంలో ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఘన విజయాన్ని సాధించినందుకు:- లోగడ ఎన్నడూ లేనంత ఎక్కువగా ఈ సంవత్సరం ఎనిమిదిలక్షల 70 వేలటన్నుల ఆహారధాన్యాల సేకరణ జరిగినది:- ప్రభుత్వ కార్యదక్షతకు అది మంచి నిదర్శనం:- రాష్ట్రమంతటా బియ్యం సమృద్ధిగా లభ్యమవుతున్నది:- ధరకూడా పెరుగకుండా నిలకడగా ఉన్నది:- ప్రస్తుతం పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా —అనగా రేషన్ దుకాణాల ద్వారా—బియ్యం, గోధుమలు చక్కెర, గోధుమ దినుసులు, సరఫరా చేస్తున్నారు:- వీటితోపాటు పప్పు దినుసులు, వంట నూనెలు, చింతపండు సైతం సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం అవసరమని కమిటీ అభిప్రాయపడినది:- ఈ మూడు దినుసులుకూడా నిత్యావసర వస్తువుల జాబితాలోకి వస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో వాటికి కొరత లేదు. కానీ, ధరలు మాత్రం హెచ్చుగా ఉన్నాయి:- అంతేగాక వాటినాణ్యతలో భోలెడన్ని రకాలు:- స్థిరమైనధరలు లేవు. ఎవరికి తోచిన ధరకు వారు విక్రయిస్తున్నారు:- అందువల్ల ఈ మూడువస్తువులనూ కూడా పబ్లిక్ పంపిణీ వ్యవస్థలోకి చేరిస్తే బాగుంటుంది:- సామాన్యుడికి పరిమితాదాయ వర్గాల వారికి ఎంతో సహాయకారిగా ఉంటుంది:- ఇతే ప్రస్తుతం అమలులో ఉన్న రేషన్ సరఫరా తీరుతెన్నులు మెరుగుపరచి వ్యవస్థను పటిష్ఠంచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది:- రేషన్ దుకాణాల వారి పోకడలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైతే తక్షణచర్య తీసుకొనే యంత్రాంగాన్ని నెలకొల్పాలి.- రేషన్ దుకాణాలవారు సరుకు సరఫరాచేయడంలో జాప్యం చేస్తున్నారు:- ఒకటికి పదిసార్లు తిప్పుతారు:- సరుకు ఎప్పుడు ఎస్తుందో తెలియదంటారు:- అన్నివస్తువులూ ఒకేసారి ఇవ్వరు:- మరొక విషయం:- నగరాలలోనూ పట్టణాలలోనూ చాలినన్ని రేషన్ దుకాణాలు లేవని పిస్తుంది:- రేషన్ దుకాణం కాస్తున్నవారు నిలుపుచేసే వారి వీళ్లలోనుండి ఒక మైలుకంటె ఎక్కువదూరం ఉండకూడదు.- రేషనింగ్ వ్యవస్థను ఆవిధంగా పునర్వ్యవస్థీకరించిసామాన్యులకూ మధ్యతరగతి వారికి ఇబ్బందులను తొలగించడం అవసరం:- చింతపండు, పప్పుదినుసులూ ఎంటనూ నెలు రేషన్ దుకాణాల ద్వారా సరఫరాచేస్తే చాలా భాగుంటుంది కాని, వాటి ధరలు మార్కెట్ ధరలకంటె తక్కువగా ఉండేటట్లు చూడాలి.- నాణ్యత పట్లకూడా శ్రద్ధ వహించాలి:- ఆ మూడు వస్తువులతో బాటు కిరసనాయిలునుకూడా చేరిస్తే సామాన్యులకు ఎంతో సహాయకరంగా ఉంటుంది:-

కమిటీవారు సూపర్ బజార్ల భూమికను కూడా లోతుగా పరిశీలించారట.- సబ్బులు, ఔషధాలూ సైగైరా అవసర వస్తువుల డిస్ట్రిబ్యూటర్లుగా సూపర్ బజార్లు వ్యవహరిస్తే భాగుంటుందని కమిటీవారు భావించారట:- అది కూడా మేలైన ఆలోచన:- ఈ సందర్భంలో ఒక విషయాన్ని వెల్లడించడం అవసరం:- సూపర్ బజార్లు నిర్మాణాత్మకమైన, నిజంగా ప్రయోజనకరమైన భూమిక నిర్వహించాలంటే వాటిని పునర్వ్యవస్థీకరించడం అవసరం:- "సూపర్ బజార్" అనే ఆలోచనను, ఏర్పాటును మనం సంపన్న పాశ్చాత్య దేశాలనుండి దిగుమతి చేసుకున్నాం:- అక్కడివారి అవసరాలు భిన్నంగా ఉంటాయి:- మన దేశంలో నేటి ఆర్థిక పరిస్థితులలో సంపన్నులకుగాక సామాన్యులకు మధ్యతరగతివారికి ఎక్కువ సహాయం కావాలి:- సూపర్ బజార్లు ఆ రెండు వర్గాలవారి కోసమే నెలకొల్పాలి.- ధనిక వర్గాలవారికి మార్కెట్‌లో బోలెడన్ని షాపులున్నాయి:- వాళ్ళ అవసరాలు కూడా వేరు:- సూపర్ బజార్ అనే పేరులోనే విలాస తత్వం ధ్వనిస్తున్నది:- ఆ పేరుతో కాక వాటిని "పీపుల్స్ బజార్" అనే పేరుతో వ్యవహరిస్తే మొత్తం వ్యవస్థలో భావ విప్లవం వస్తుంది:- సూపర్ బజార్లలో విలాసవస్తువులను విక్రయించడం బొత్తిగా అనవసరమేగాక అసమంజసం కూడా:- సూపర్ బజార్లు ఒక సాంఘిక ప్రయోజనాన్ని నెరవేర్చి బలహీన వర్గాలకు మాత్రమే తోడ్పడాలి- ఖరీదైన వస్త్రాలూ తెదితర విలాస వస్తువులూ పంటివి విక్రయించడంమానెయ్యాలి:- వాటికిబదులు పరిమితాదాయ వర్గాలవారికి నిత్యజీవనావసర వస్తువులను సరసధరకు విక్రయించాలి:- స్టాండర్డ్ బట్టలూ, సామాన్య పాదరక్షలు, చీరలూ, ధోవతులూ, తువ్వాళ్ళు మొదలైనవీ, ఆహార పదార్థాలూ విక్రయించి నాణ్యత విషయంలో ఉన్నత ప్రమాణాలను అందుకోవాలి:-

పట్టణాలలోని బలహీనవర్గాలకు గృహవసతి, రుణ విముక్తి కల్పన

ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 17

ప్రధాని ఇరవది అంశాల ఆర్థిక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం కేంద్ర కార్యవర్గం తమ పూర్తి మద్దతును ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది విస్మరించవలసిన పనులు ఆర్థిక ఆసక్తితో నిర్వహించడానికి వీలుగా అవసర చర్యలు తీసుకొనాలని వారుకూడా ఆ పనుల నిర్వహణలో భాగస్వాములనే భావాన్ని కలిగించాలని ఈ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

ఆదివారంనాడు ముగిసిన రెండు రోజుల సమావేశంలో ఈ కార్యవర్గం బలహీన వర్గాలకు సహాయపడటానికి ఎక్కువ అభ్యుదయకరమైన వర్గాలను తీసుకోవాలని వారు ఇక ఏ హెచ్చరింపూ చేయబడకుండా విరోధించాలని, ఎంబడార, బస్తీలు, ఔషధాల పరిశ్రమలను జాతీయం చేయాలని, ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని కోరింది. పట్టణాల ప్రజలకు కూడా గృహవసతి, రుణ విముక్తి మొదలగు విషయాలలో ప్రభుత్వం ఔదార్యం చూపాలని కోర్పుతాలని ఈ కార్యవర్గం కోరింది.

ఖమ్మంలో పత్వర తపాలా సర్వీసు

ఖమ్మం సెప్టెంబరు 17 (పి. టి. ఐ)

ఖమ్మం నుండి దేశంలోని అన్ని రాష్ట్రాలు రాజధానులకు ఉత్తరాలు త్వరగా చేరేట్టుగా సత్వర తపాలా సర్వీసును స్థానిక పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎన్. సదాశివరావు ప్రారంభోత్సవం చేశారు.

అభివృద్ధికారకే ఆధునీకరణ

లఘు పరిశ్రమల కమిషనర్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 17

లఘు పరిశ్రమల ఆధునీకరణవల్ల ప్రత్యేక ప్రయోజనాలను సాధించడం అవసరమనీ, అయితే కార్మికుల ప్రతిభ ఈ ఆధునీకరణ వల్ల నష్టం కాకుండా చూచుకోవాలనీ లఘుపరిశ్రమల అభివృద్ధి కమిషనర్ శ్రీ ఎస్. కె. కమల్‌నిస్సఖ్‌డే సూచించారు.

లఘు పరిశ్రమల ఆధునీకరణపై రెండు రోజులుగా జరిగిన పునశ్చరణ గోష్ఠి ముగింపు సమావేశంలో శ్రీ కమల్ ప్రసంగిస్తూ పై సూచన చేశారు.

పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

దేవనాగరిలిపిలో వివిధ గ్రంథాల ప్రచురణ

భువనవాణి ట్రస్టు అమూల్యకృషి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 (పి. టి. ఐ)

దేవ భాషలోకల ఖురాన్ నుండి ఆయాత్‌లు, బైబిల్, గురుగ్రంథ సాహెబ్‌ను దేవనాగరిలిపిలో వ్రాయడం, హిందీలోకి అనువదించేవిని లక్నోలోని భువనవాణి ట్రస్టు చేపట్టింది. ఈ కార్యక్రమం వివిధ దశలలో ఉన్నది.

1970లో ఏర్పాటు చేసిన ఈ ట్రస్టు వివిధ భాషలలోని ప్రధానమైన మత సాహిత్య గ్రంథాలను దేవనాగరిలిపిలో వ్రాయడం హిందీలోకి ఇతరభారతీయ భాషలలోకి అనువదించే పనిని చేపట్టింది.

ఈ ట్రస్టును ఏర్పాటు చేసిన నందకుమార్ అవస్థీ కరవాన్ని అనుసరించి ప్రముఖ సాహితీ వేత్తల సహాయంతో ఈ సంస్థ అరబీ భాషలోకల ఖురాన్‌తో పాటు ఇంగ్లీషు, వివిధ భారతీయ భాషలలోని పది గ్రంథాలను దేవనాగరిలిపిలో మూలం హిందీ అనువాదాలతో సహా ప్రచురించింది. భారతీయ మరో పంతొమ్మిది మత గ్రంథాలను దేవనాగరిలిపిలో వ్రాయడం వివిధ భారతీయ భాషలలోకి అనువదించడం వివిధ దశలలో ఉన్నది.

క్రితం వారం అవస్థి ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకొని ట్రస్టు ప్రచురించిన, ఇంకా ప్రచురణలో ఉన్న గ్రంథాలను అందచేశారు. శ్రీమతి గాంధి ఈ ట్రస్టు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

మరాఠీ, తెలుగు అస్సాం తమిళం, కన్నడ, గుజరాతి, కాశ్మీరి, నేపాలి, బెంగాలి భాషలలో కల రామాయణాన్ని దేవనాగరిలిపిలో మూలంతోసహా హిందీలో అనువాదాన్ని ప్రచురించడం వివిధ దశలలో ఉన్నది. ఉపనిషత్తులపై రాధాకృష్ణన్ వ్యాఖ్య, పలయాళ మహాభారతం, తమిళ తిరుక్కురల్ మూలాన్ని దేవనాగరిలో ప్రచురించి హిందీలో అనువదించడం పూర్తి అయింది.

టి. వి. ప్రసారాలు కొనసాగింపునకు ఏర్పాట్లు

రాయ్‌పూర్, సెప్టెంబర్ 17 (పిటిఐ)

ఉపగ్రహం ద్వారా టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారంచేసే ప్రయోగం మరో ఏడాది ఆగస్టు ఒకటినాటికి పూర్తవుతుంది.

స్వంత ఏర్పాట్లతో టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారంచేసేందుకై ఒక పత్రకాన్ని కేంద్రం రూపొందిస్తున్నది.

నగరంలో పల్లపు ప్రాంతాల్లో మంత్రి పర్యటన

హైదరాబాద్, సెప్టెంబర్ 17

నగరంలో ఇటీవల భారీవర్షాలవల్ల పీటి ముంపునకుగురైన బంజారాహిల్స్ జీవాబాగ్, లంగర్‌హౌజ్, గోల్కొండ, టోలిచౌక్, తప్పాబుతార్, దక్షిణపుర ప్రాంతాలలో రాష్ట్ర మున్సిపల్ పాలనా మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు విన్న నందర్శించారు.

గోల్కొండలో హరిదాసపురావద ధ్వంసమైన కాజ్‌వే మరమ్మతు కార్యక్రమాన్నికూడా ఆయన సందర్శించారు.

గోల్కొండ సమీపంలో వల్లపు ప్రాంతాలలో ఎలకువరదల బెడద లేకుండా ఉండేట్లు చూడడానికి గోల్కొండ చెరువులో నీటిమట్టం తగ్గిఉండేట్లు చూడాలని ఆయన మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ శాఖకు సూచించారు.

జీవాబాగ్‌లో ఇటీవల వర్షాలలో గోడకూలి మరణించిన బాబాయి కుటుంబానికి మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

అక్టోబర్ 2 నుండి నగరంలో ఆహార ప్రదర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 17

విద్యానగర్‌లోని సి. టి. ఐ. క్యాంపస్‌లో ఫుడ్ క్రాఫ్ట్స్ సంస్థ నాలుగు రోజుల ఆహార ప్రదర్శనను అక్టోబర్ 2 వ. తేదీ నుండి ఏర్పాటు చేస్తున్నది.

ఆహార సైంటిస్టులు సాంకేతిక విషయాలు సంపూర్ణంగా హైదరాబాద్ కాఖ ఫుడ్ క్రాఫ్ట్స్ సంస్థ సమష్టిగా ఏర్పాటు చేసే ఈ ప్రదర్శనలో ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలు పాల్గొంటున్నాయి. వివిధ రకాల ఆహార పదార్థాలను వాటితయారు చేసే విధానాలను ప్రదర్శించుతారు.

ఫుడ్ క్రాఫ్ట్స్ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీమతి యమునా రంగారావు విన్న విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రదర్శనద్వారా పోషక ఆహారపదార్థాలు ఏమిటో ప్రజలకు తెలియచేస్తామని, ఆహార పదార్థాల తయారీ పరిశ్రమ సాధించిన ప్రగతికి ప్రతీకగా ఈ ప్రదర్శన ఉండగలదని అన్నారు. ఈప్రదర్శనలో దాదాపు 50 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. పీనిలో పీవిధ వంటకాలేకాక వాటి తయారీకి ఉపయోగించే సాధన సామగ్రిని ప్రదర్శించుతారు.

ఏంటరి పరిశ్రమలో శిక్షణ ఇప్పడానికై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఫుడ్ క్రాఫ్ట్స్ సంస్థను ఏర్పాటు చేశాయి. దీనిలో పంట, బేకరీ, కన్ఫెక్షనరీ మొదలగు వాటిలో సర్టిఫికేట్ కోర్సు ఉన్నది. దేశపు ఇతర భాగాలలో మరో ఎనిమిది సంస్థలు ఇట్టివి ఉన్నాయి. విద్యానగర్‌లోని ఈ సంస్థలో ఇప్పటివరకు 250 మందికి శిక్షణ ఇచ్చారు.

అత్యవసర పరిస్థితి ప్రకటనపై లండన్‌లోని భారతీయులమద్దతు

కేంద్రమంత్రి ఓమ్ మెహతా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (హి.స)

లండన్‌లో జరిగిన అంతర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశాలలో ఆసీన దేశాల భూమిక గణనీయంగా ఉన్నదని పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ ఓం మెహతా తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొని భారత దేశం తిరిగివచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ మెహతా పాలస్తీనా విమోచనదళాధ్యక్షుడు యాసర్ అరాఫత్‌ను కూడా ఈ యూనియన్‌లో ప్రవేశం కోరుతూ తెనడా ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయిందని ఆయన చెప్పారు.

ఈ సమావేశాలలో నిరాయుధీకరణ, మహిళా ప్రతినిధి పరస్పర వివాదాలను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోవడానికి పిలుపులు, సంవన్న వర్ధమాన దేశాలమధ్య ఆర్థిక అగాధాలను తగ్గించేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చలు జరిగాయని ఆయన చెప్పారు.

లండన్‌లో అనేక భారతీయసంఘాలను కల్సుకొనే అవకాశం తమకు కలిగిందని ఆయన తెలిపారు. భారతదేశంలో ఆర్థిక పెరుగుదలపట్ల హర్షం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు.

లండన్‌లోని అనేక వార్తాపత్రికలు భారత విధానాలను బలపరుస్తూ వార్తలు ప్రకటించాయని ఆయన చెప్పారు.

మద్రాస్ జూలోజింకల సంతతి పెరుగుదల

మద్రాస్ సెప్టెంబర్ 17 (యు. ఎన్. ఐ)

మద్రాస్ జంతు ప్రదర్శన శాలలో జింకల సంతతి వృద్ధి చెందినది.

1971లో 15 మాత్రమే ఉన్న ఈ జింకలు నేడు 85 కు పెరిగాయి. ఈ సంఖ్య ఇంకా పెరగకుండా చేయడానికి వీటిలో కొన్నింటిని విక్రయించడానికై నిర్ణయం గైకొన్నట్లు జంతు ప్రదర్శనశాల సూపరింటెండెంట్ శ్రీ టి. ఆర్. రామస్వామి విన్న ఇక్కడ యు. ఎన్. ఐ. ప్రతినిధితో చెప్పారు.

కొద్ది సంవత్సరాల క్రితం రెండు మాత్రమే ఉన్న నల్లజింకలు ఇపుడు తొమ్మిదికి పెరిగాయి. సాంబార్లు 7 నుండి 38 కి, చుక్కల జింకలు ఆరు నుండి 90కి పెరిగాయని శ్రీ రామస్వామి పేర్కొన్నాడు.

సిబ్బంది అసమర్థత నిర్ధారణకు మార్గదర్శక సూత్రాలు

ప్రభుత్వానికి ఆంధ్ర ఎన్.జి.వోల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పి. టి. ఐ)

యాభై సంవత్సరాలకు పైబడిన లేదా 25 సంవత్సరాల పర్వీసు పూర్తి చేసిన వారి నిర్బంధరిటైర్‌మెంట్‌కై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల గురించి రెండురోజులపాటు ఇక్కడ జరిగిన ఆంధ్ర ఎన్. జి. వో.ల రాష్ట్రకార్యవర్గం చర్చించినది.

అసమర్థతను నిర్ధారించడానికై మార్గదర్శక సూత్రాలు రూపొందించాలని, న్యాయ సాధనకై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసుకోవడానికై అలాంటి సిబ్బందికి అవకాశం కల్పించాలని కార్యవర్గం కోరినది.

కార్యవర్గం ఆమోదించిన ఈ తీర్మానాలను సంఘాధ్యక్షుడు శ్రీ ఐ. వి. రావు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రాజగోపాల్ విన్న ముఖ్యమంత్రికి అందచేశారు.

ప్రముఖ శాస్త్రవేత్త ఫణి భూషణ్ మరణం

కలకత్తా, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ.)

ప్రముఖ శాస్త్రవేత్త పి. జి. టాపణ్ బాగ్చీ మొన్న దక్షిణ కలకత్తాలోని తన స్వగృహంలో మరణించారు. ఆయన వయసు 61 సంవత్సరాలు.

ఆయన సైన్యవిరికరాల సంస్థలో పరిశోధనశాఖ డైరెక్టరుగా ఎనిచేశారు.

రాష్ట్రంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలు సాధిస్తున్న అభివృద్ధి

బసిరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17

రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలు గత రెండుసంవత్సరాలుగా గణనీయమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ వి. బసిరెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల స్థాయిసంఘం సమావేశాన్ని గోష్ఠిని విన్న ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ప్రణాళికాసంఘం డైరెక్టర్ శ్రీ సి. ఎస్. పార్థసారథి మాట్లాడుతూ పరిశ్రమలు సాధించిన అభివృద్ధిపై ముఖ్యంగా తులను అమలు జరుపుచున్నట్లయిన భారతీయులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొనవచ్చని, రాష్ట్రాభివృద్ధిలో వీరి పెరకాలని శ్రీ టి. ఎ. పాయ్ అన్నారు. వారు తమ పూర్వపు జిల్లాలలో ఈసంకల్ప పరిశ్రమలు ఏర్పాటుచేస్తే కొన్ని రాష్ట్రాల్లోనైనా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు.

విదేశాలలో నివసించే భారతీయులు మనదేశంలోని బ్యాంకులలో విదేశీ కరెన్సీలో ఖాతాలు పెట్టుకోవడానికిగాను ఇటీవల ప్రభుత్వం ఒకపథకాన్ని రూపొందించింది.

ఈవిధంగా వారిధనం భారతీయ బ్యాంకులలో ఉండి మనకు విదేశీమారకం వనరులుగా ఉపయోగపడుతుందని కేంద్ర పరిశ్రమలశాఖమంత్రి అన్నారు.

విదేశాలలోని భారతీయులు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనుమతి

ప్రతిపాదన పరిశీలిస్తున్నట్లు పాయ్ వెల్లడి

మధురై, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ.)

ప్రభుత్వం ఆమోదించే కొన్ని పరిశ్రమలను మనదేశంలో ఏర్పాటు చేయడానికి విదేశాలలోని భారతీయులు పెట్టుబడులను అనుమతించడానికి ఆలోచిస్తున్నట్లు నేడు కేంద్రపరిశ్రమలు, పౌర సరఫరాల శాఖమంత్రి టి. ఎ. పాయ్‌తెలియచేశారు.

పత్రికావిలేకరులతో మాట్లాడుతూ శ్రీ పాయ్ వెనుకబడిన ప్రాంతాలలోను పరిమితుల ప్రాంతాలలోను పరిశ్రమలను ఏర్పరచడానికి విదేశాలలోని భారతీయులు సమకూర్చినమూలనువినియోగిస్తారని తెలిపారు.

మనదేశంలోని కాటక పరిస్థితుల వల్లనో లేక తగిన ఉపాధి లభించకనో కొన్నివందల సంవత్సరాల క్రితం విదేశాలకు వెళ్ళి స్థిరపడి సంపన్నులయిన భారతీయులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొనవచ్చని, రాష్ట్రాభివృద్ధిలో వారిని పెరకాలని శ్రీ టి. ఎ. పాయ్ అన్నారు. వారు తమ పూర్వపు జిల్లాలలో ఈసంకల్ప పరిశ్రమలు ఏర్పాటుచేస్తే కొన్ని రాష్ట్రాల్లోనైనా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు.

విదేశాలలో నివసించే భారతీయులు మనదేశంలోని బ్యాంకులలో విదేశీ కరెన్సీలో ఖాతాలు పెట్టుకోవడానికిగాను ఇటీవల ప్రభుత్వం ఒకపథకాన్ని రూపొందించింది.

ఈవిధంగా వారిధనం భారతీయ బ్యాంకులలో ఉండి మనకు విదేశీమారకం వనరులుగా ఉపయోగపడుతుందని కేంద్ర పరిశ్రమలశాఖమంత్రి అన్నారు.

పహాయునిధికి విరాళాలకు పోస్టల్ సౌకర్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

ప్రధాని జాతీయ సహాయనిధికి పంపే మనియార్డర్లు, రిజిస్టరుచేసిన పట్లపులు పంపడానికి మనియార్డర్ కమిషన్, పోస్టేజీఖర్చు, రిజిస్ట్రేషన్ ఛార్జీలను మినహాయించి తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ అన్ని తంతి తపాలా కార్యాలయాలకూ ఆదేశాలు పంపినట్లు ఒక వార్తలో తెలియజేశారు.

బీహార్ ప్రజలకు 150 వేల బేళ్ళ వస్త్రాల సరఫరా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

బీహార్ వరదబాధితులకు ఉచితంగా పంపిణీకై 25 వేలకు రూపాయల విలువగల 1 లక్ష 50 వేల బేళ్ళ దోపతులను, టీకాలను బీహార్ ప్రభుత్వానికి లభింపజేయాలని, ఈ విధంగా కంట్రోల్‌లు వస్త్రాల ఉత్పత్తిలో వివిధ లోపాలపై విధించిన పెనాల్టీల వసూలు మొత్తం ద్వారా భరిస్తామనీ, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. దబోపాధ్యాయలు వస్త్రాల మిల్లుల సమాఖ్యకు, బీహార్ ప్రభుత్వానికి తెలియజేశారు.

జనవాక్యం

భాగ్యనగర్‌లో పార పాకర్యాలు

ఆర్యా,

నగరంలోని భాగ్యనగర్ బాగ్ అంబర్‌పేటప్రాంతంలో డ్రైనేజీ మరుగు దొడ్లు ఇత్యాది సౌకర్యాలు కొరవడియుండడంవల్ల ప్రజలకు ముఖ్యంగా స్త్రీలకు చాలా ఇబ్బందిగా ఉంటున్నది. కార్పొరేషన్ అధికారులకు ఎన్నోసార్లు దరఖాస్తులు పెట్టుకున్నాముగాని వారు మా విన్నపాలు ఇంతవరకు ఆలకించలేదు. ప్రభుత్వం మా పేదప్రజల దుస్థితిని గమనించి వెంటనే తగుచర్యలు తీసుకొని మా ఇక్కట్లు తీర్చాలని కోరుతున్నాము.

జి. కృష్ణారావు
భాగ్యనగర్ యువజన సంఘం
గోల్‌నాక
హైదరాబాద్

ఆకాశవాణి

శుక్రవారం
19-9-1975
శక 1897 భాద్ర 28

హైదరాబాద్ -ఎ

ప్రసారము - 1

ఉ॥ 6.00 వందేమాతరం. మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6.10 భక్తరంజని 6.40 ఆకాశవాణి 6.45 పాటలు 6.55 జిల్లా సమాచార లేఖ 7.00 ఇంగ్లీషు సమాచారం 7.15 గాంధీ మార్గం 7.25 చిత్రసీమ 7.45 సంగీత సుధ 8.20 "ఎంబంగౌళ" రాగాలాపన-త్యాగి దీక్షితుల కృతులు 9.10 వార్తా పఠనం సాయంత్రం. ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 11.45 ప్రాథమికోన్నత పాఠశాల 12.05 సంగీత సుధ 12.20 హిందీ పాఠం 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 చిత్రసీమ 1.20 పాడి-పంట. వాతావరణ సూచన 1.30 తరుణీ పుండలి 2.10 ఉన్నత పాఠశాలలకు 9వ తరగతి అంగ్లమాధ్యమంలో పాఠాలు 2.30 ప్రసార సమాప్తి

ప్రసారము - 3

సా॥ 5.30 సుప్రభాతం: వేణువు 6.25 సినిమా ప్రకటనలు 6.30 మందార మకరం 6.55 మాటా-మంతీ 7.15 గ్రామ శ్రీ రేడియో గోష్ఠి (విజయవాడ నుండి) 7.45 చిత్రసీమ 8.15 చిత్రగీతం వచనం 8.30 లలిత సంగీతం 8.45 తెలుగు వెలుగు 9.15 లయ విన్యాసం 9.20 దక్షిణభారత సంగీతసభ 10.30 వార్తా పఠనంతో ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

ప్రసారము - 1

ఉ॥ 6.30 వందేమాతరం. మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6.40 ఆకాశవాణి అల్లారేరాము 9.00 భరత్‌రాజ్: సరోద్ 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 1.45 వాద్య సంగీత్ 2.00 వాద్య సంగీత్ 2.20 పిల్లలగానే 2.30 గజ్జే 3.02 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

రా॥ 8.05 మరాఠీ కార్యక్రమం 8.35 సుగమ సంగీత్ 9.00 వాద్యసంగీత్ 9.30 నైపింగ్ 10.30 ప్రసార సమాప్తి.

యువవాణి

ఉ॥ 7.05 సుగమ సంగీత్ మండీ నారాయణ్ 7.20 పాశ్చాత్యసంగీతం 7.50 సప్పులు పుప్పులు. చిత్రసీమ 8.30వర్ష యాదవ్ చెప్పారు. సంస్థ మేనేజింగ్ (ఉన్న) "బెల్‌బాట్" పిల్మ్‌గానే

సా॥ 5.30 ఉన్నా కార్యక్రమం 6.10 కర్ణాటక సంగీతం 6.25 సాహిత్యం సంగీతం 7.05 చైతన్య స్రవంతి. యువరంజని.

U-BDM-39 TEL

బోంబే డయింగ్

మీకిచ్చే సదుపాయం 20% డిస్కౌంట్ పథకం

బట్టల్ని మామూలు ధరలకే కొనండి
డిస్కౌంట్ తూపల్లను పొందండి
వాటితో మీకు
దుప్పట్లపైనా, తువాళ్ళపైనా
20% తగ్గింపు సదుపాయం

మొట్టమొదట కనీసం రూ. 50 విలువగల బట్టలు కొనండి— ఏ బట్టలైనాసరే మామూలు ధరలోనే కొనండి—అప్పుడు మీరు ఈ డిస్కౌంట్ పథకం మీకు ఎలా లాభిస్తుందో: చూడండి

మొదటి సారిగా మీరు మామూలు ధరలతో నే, కొనే ఏ బట్టలైనాసరే, వాటి విలువ ఇంత అయితే	మీరు తర్వాత కొనే దుప్పట్లు తువాళ్ళపైన 20% తగ్గింపు యిచ్చే డిస్కౌంట్ కూపన్ల యొక్క పరిమితి	మీరు ఆదా చేసేది
రూ.		రూ.
50	100	20
60	150	30
75	200	40
100	250	50
125	300	60
150	350	70
175	400	80
200	450	90
225	500	100
250		

మొట్టమొదటి సారిగా మామూలు ధరలతో కొన్న వాటికి యీ డిస్కౌంట్ సదుపాయం వర్తించదు. ఈ 20% డిస్కౌంట్, మీరు తర్వాత కొనే దుప్పట్లూ, తువాళ్ళపైనే వర్తిస్తుంది.

• త్వరపడండి—పాడువుగా కొనుక్కునే వాళ్ళంతా మా 330 స్టాకిస్టుల దగ్గరకు వెళ్ళండి. యీ లాభాన్ని చేజిక్కించుకోండి. మీ కూపన్లను మార్చుకోండి. ఈ సదుపాయం అప్పుడే మొదలైంది—సరిగ్గా అయిపోతోంది కూడాను!

బోంబే డయింగ్

1975 సెప్టెంబరు 30వ తేదీ వరకే ఈ ఆఫరు గలదు!

శాంతియు డిస్ట్రిబ్యూటర్ -

జూలూరి వీరేశలింగం కమర్షియల్ కార్పొరేషన్

జూలూరిమాన్షన్, పి. బి.
నెం. 1615, జనరల్‌బజార్, సికింద్రాబాదు
టెలి. నెం. 72333, 72310 మరియు 77153

కిస్టదు:-
అనంతపూరు - లక్ష్మి, సుబ్బరోడ్ * చిత్తూరు - అన్నపూర్ణ, బాంబే డయింగ్ షోరూమ్, 11-8-14 తాలూకా ఆఫీస్‌స్ట్రీట్, * హన్మకొండ:-వినన్, రోడ్ * హైదరాబాదు:- అన్నపూర్ణ, 1-1-211, చిక్కడపల్లి * హరే అండ్ సన్స్, 786/2, కోఠి ఇన్‌స్టాండ్, - ఎలక్ట్రిషియన్ * కుందన్స్, ఫ్యాన్ వారకా కార్నింగ్, లకడీకాపూల్, మిండ్, ఫ్లోర్‌బాగ్ * పారమేశ్వరి, గద్దె * టిగ్-టాగ్, కాంబల్లిస్టేషన్‌రోడ్, సికింద్రాబాదు:-మ్యూర్లీస్, రాష్ట్రపతి రోడ్, * ఖాజాకారి - తిరుమల, టవర్ దగ్గర, కరీంనగర్‌జిల్లా * కామారెడ్డి * ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట * ఖమ్మం:-కళ్యాణ్, ప్రకాశంరోడ్ * మంచిర్యాల - అన్న బిల్డింగ్‌రోడ్, * కొత్తగూడెం - శ్రీలక్ష్మి, స్టేషన్‌రోడ్ * మహబూబ్‌నగర్ - కళ్యాణ్, 18 మున్సిపల్ క్లర్క్, క్లాక్‌టవర్ దగ్గర, మిర్యాలగూడ * వనపర్తి - శ్రీనివాస, మెయిన్‌రోడ్ * నల్లగొండ - పింటో, జంక్షన్‌రోడ్ * తిరుపతి - వెస్టెక్స్, 3/4 బెరిస్ట్రీట్, * నిజామాబాదు - శ్రీనివాస, కంఠేశ్వర్‌రోడ్.

నగరంలో మూడు సారాబట్టీలు స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబర్ 17

గత వెంకటరోజుల్లాగా నగరంలో అక్రమంగా సారాయి తయారుచేసే బట్టీలపై ఎక్సైజ్ శాఖవారు జరిపిన దాడిలో 38780 లీటర్ల బెల్లపు ఊరుడు, 817లీటర్ల నాటు సారాయి, మూడు సారాబట్టీలు స్వాధీనమయ్యాయి. ఎక్సైజు డిప్యూటీ కమిషనర్ శ్రీ బి. అంజయ్య అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఎం. రమణారెడ్డిల పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించడం జరిగింది.

ప్రాగాటూల్స్ లిమిటెడ్

సభ్యులకు నోటీసు

(కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 257 ప్రకారం)

ఆంధ్ర ప్రదేశ్, సికింద్రాబాదు. కవాడిగూడలో 6-6-8/82 వద్దగల కంపెనీ రిజిస్టర్డు కార్యాలయంలో 1975 సెప్టెంబరు 27వ తేదీ ఉదయం 11-30 గంటలకు జరుగనున్న 31వ వార్షిక సర్వసభ్య సమావేశంలో కంపెనీ డైరెక్టర్‌షిప్‌కు పోటీకి తన అభిప్రాయాన్ని తెల్పుతూ కంపెనీ సభ్యుడు మరియు కంపెనీ ఉద్యోగి శ్రీ ఎస్. ఫ్రాన్సిస్ బెంజిమెన్ నుండి నోటీసు వచ్చినది.

పై సమావేశంలో డైరెక్టరుగా శ్రీ ఎస్. ఫ్రాన్సిస్ బెంజిమెన్‌ను బలపరుస్తూ తన అభిప్రాయాన్ని తెల్పుతూ ఒక సభ్యునినుండి నోటీసు కూడా వచ్చినది.

ప్రాగాటూల్స్ లిమిటెడ్
(డి.ఎస్.ఎం.వి. ప్రసాదరావు)
సెక్రటరీ మరియు అడ్మినిస్ట్రేషన్ మేనేజర్

రిజిస్టర్డు కార్యాలయము,
6-6-8/82, కవాడిగూడరోడ్,
సికింద్రాబాదు- ఆం. ప్ర
16.9.1975

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన కమిషన్ బేసిస్‌పై మా ప్రముఖ టీవాని కార్పెట్లు మరియు పాస్ట్ కలర్ దుప్పట్లకు ఆర్డర్లకొర్వాసుకు ఏజంట్లు కావలెను. సెహ్రా కెమికల్స్ టీవాని (తమిళనాడు) కు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే జరగాలి.

(R-6814 & 6833)



శ్రీ పురుషులకు శుభవార్త: పెండ్లి కన్న ముందు లేక పెండ్లి తర్వాత పీకకు సంబంధించిన సరసమైన ఒటహీనత లేక అంటు వ్యాధులు గమనించి శ్రీడా॥ దేశ్‌ముఖ్ ఎల్ఎంఎన్‌ను సంప్రదించండిపూ రియాయన సలహా పొందండి వరమైన ఒటహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును. సమయం ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00 నుండి 8-30 గంటల వరకు.

రూప్ క్లినిక్

దిల్‌షాద్‌టాకీస్ ఎక్స్‌ను మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్, హైదరాబాదు-ఆం.ప్ర
గమనిక: ఆదివారంకూడాతెరచియుండును.

ఎగ్జిక్యూషన్ ఎందుకు ఇవ్వకూడదో కారణం తెలుపుటకు నోటీసు

(ఆర్డర్ XXI, రూల్ 22 ఆఫ్ ది కోడ్ ఆఫ్ సివిల్ ప్రొసీజర్)

హైదరాబాదు, సిటీ సివిల్ కోర్టు. మూడవ అసిస్టెంట్ జడ్జి కోర్టులో

ఎక్స్ పిటీషన్ నెం. 38 ఆఫ్ 1975
వాజ్యం నెం. 184 ఆఫ్ 1960 లో

గులాం మొహియుద్దీన్ మరియు ఇతరులు- డిక్రీహోల్డర్లు

మరియు

సోమలింగం మెడ్డ

శ్రీ సోమలింగం, నివాసం:
ఇంటి నెం. 1-5-162/3
ముషీరాబాదు, హైదరాబాదుకు - జడ్జిమెంట్ డెట్టర్

వాజ్యం నెం. 184 ఆఫ్ 1960 లో డిక్రీని అమలు పర్చవలసినదిగా డిక్రీహోల్డరు ఈ కోర్టుకు దరఖాస్తు ఎంపి యున్నందున సీవు 1975 అక్టోబరు ఎదవ రోజున ఈ కోర్టు సమక్షంలో ఎందుకు ఎగిక్యూషన్ మంజూరు చేయబడకూడదో షోకాజ్ తెల్పుటకు హాజరు కావలసినదిగా నీకు తెలియ జేయడమైనది.

ఉత్తర్వు ప్రకారం

సం/- (ఎస్. మజహర్ హుస్సేన్)
కౌన్సిల్ వర్ డిక్రీహోల్డర్లు

స్వీడిష్ బృందం సునుకున్ శిఖరారోహణ

శ్రీనగర్, సెప్టెంబరు 17 (పి.టి.ఐ)

21 మంది సభ్యులు గల స్వీడిష్ పర్వతారోహకుల బృందం విన్న లడక్ లోని 7155 మీటర్ల ఎత్తుల సునుకున్ శిఖరాన్ని అధిరోహించింది.

ఏర్పాటుమూలం వద ఏర్పాటు చేసుకున్న శిబిరం నుండి ఆ బృందం నేడు విజయంత్రి వారును ఎంపుతూ నేటి మధ్యాహ్నము 1-30 గంటలకు తమ బృందంలోని ఇదరు శిఖరాన్ని అధిరోహించి విజయం సాధించారని తెలియజేసింది.

ఈ శిఖరాన్ని 1951లో ప్రపథమంగా బ్రెంచ్ పర్వతారోహకులదళం ఆరోహించింది.

ఈ సంవత్సరం ఈ శిఖరాన్ని అధిరోహించాలని ప్రయత్నించిన బృందాల్లో నేడు విజయం సాధించిన స్వీడిష్‌బృందం రెండవది.

గత నెలలో ఏడుగురు సభ్యులుగల జపానీయుల బృందం ఈ శిఖరాన్ని ఆరోహించ ప్రయత్నించింది. వాతావరణ పరిస్థితి సరిగా లేనందువల్ల శిఖరాగ్రం కొద్ది వందల గజాలలో ఉండగా వారు ఆ అధిరోహణ విరమించుకోవలసి వచ్చింది.

కర్నూల్‌లో ఆయుధాలు స్వాధీనం: ఇద్దరి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17

కర్నూల్‌లో విన్న ఇదరిని అరెస్టుచేసి వారినుండి పెక్కు ఆయుధాలు స్వాధీనపరచుకున్నట్లు ఇక్కడికి అందిన అధికార వమాచారంలో తెలిపారు.

సాయినాధరావు అనేవ్యక్తిని అరెస్టు చేసి అయననుండి రెండురివాల్వర్లు, 12 తూటాలు మందుగుండు సామగ్రి స్వాధీనపరచుకున్నారు.

ముల్లా ఆజీమియ్యా అనేవ్యక్తిని ఒక హోటల్‌లో అరెస్టుచేసి రైఫిన్సులేని ఆటోమాటిక్ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తు కొనసాగుతున్నది.

వర్ణాంతర వివాహాలు చేసుకున్నవారికి ప్రోత్సాహం

వరంగల్, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

వరంగల్ జిల్లాలో కులాంతరవివాహాల ప్రోత్సాహానికై 15 వేల రూపాయలను సాంఘికసంక్షేమ శాఖ డైరెక్టర్ కేటాయించారు.

జిల్లాలో కులాంతర వివాహాలు చేసికొన్న దంపతులకు వెయ్యిరూపాయల చొప్పున ప్రభుత్వ పథకం క్రింద అవార్డులను బహూకరించేందుకై ఈ సొమ్మును వినియోగిస్తారు.

దంపతులలో ఒకరు షెడ్యూల్డు కులాలకుగాని, షెడ్యూల్డు తరగతులకుగాని చెందివున్న పక్షంలో ఈ అవార్డు ఇస్తారు.

శాంతి, సుస్థిరత కాపాడడం ప్రతి పౌరుని విద్యుక్తధర్మం

అరాచక శక్తుల ఆటలు సాగవని వి సి శుక్లా హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబర్ 17 (పి. టి. ఐ)

దేశసౌభాగ్యానికి, ప్రగతికి అవసరమైన శాంతి, సుస్థిరత, చట్టంఎల గౌరవం అనే మూడు ప్రాథమిక అవసరాలను కాపాడడం ప్రతి పౌరుని విద్యుక్త ధర్మమని కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడిక్కడ అభిప్రాయ పడ్డారు.

పాత్రికేయుల సంఘాలు ప్రచురించే ఎత్తికల సంపాదకుల జాతీయ సంఘం, భారత ప్రభా సంబంధాల సంఘం సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై తన అభిప్రాయం స్పష్టం చేశారు.

హింసా కాండ చెలరేగి, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఘర్షణలకు కారణమైన ఆరాచక పరిస్థితిని సృష్టించే వ్యక్తుల ఆటలు సాగడానికి వీలులేదని ఆయన హెచ్చరించారు.

ప్రజా సంక్షేమం కోసం దేశంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కార్మికులకు ఎప్పటి కప్పుడు తెలియజెప్పడంలో పారిశ్రామిక సంస్థలు ప్రచురించే ఎత్తికలు ప్రముఖపాత్ర వహించాలని ఆయన సూచించారు.

దేశంలో ఇలాంటి ఎత్తికలు వారపు 415 వరకు ఉన్నాయి. వీటి సర్క్యులేషన్ 18 లక్షలు.

ప్రముఖ జర్నలిస్టు స్వామినాథన్ నటరాజన్ మృతి

బొంబాయి, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ.)

ప్రముఖ పత్రికారచయిత, స్వాతంత్ర్య యోధుడు శ్రీ స్వామినాథన్ నటరాజన్ నేటి ఉదయం ఇక్కడ గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 68 సంవత్సరాలు.

ప్రచురణనిలిచిపోయిన టాంజే క్రానికల్‌కు, ప్రీప్రెస్ జర్నల్‌కు సంపాదకునిగా పనిచేశారు. ఆయన రియలిస్ట్ అనే స్వంత పత్రికను నడిపారు.

అధికారి బరరఫ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (హి.స)

అపీలుకి పాల్పడిన ఎస్‌పోర్సు మహారాష్ట్రలో విన్న రక్షణనిబంధనలు మెంటు అధికారి ఆర్. సి. భట్లను ఎదిన చట్టం క్రింది మొత్తం 235 మంది అరెస్టు నుండి ఒరరఫ్ చేస్తున్నట్లు ఎస్‌పోర్సు స్టటుటరని మహారాష్ట్ర ప్రభుత్వం నేడొక మెంటు ప్రెకటనలో తెలియజేసింది. ప్రకటనలో తెలియజేసింది.

మహారాష్ట్రలో 235 మంది అరెస్టు

బొంబాయి, సెప్టెంబర్ 17

అపీలుకి పాల్పడిన ఎస్‌పోర్సు మహారాష్ట్రలో విన్న రక్షణనిబంధనలు మెంటు అధికారి ఆర్. సి. భట్లను ఎదిన చట్టం క్రింది మొత్తం 235 మంది అరెస్టు నుండి ఒరరఫ్ చేస్తున్నట్లు ఎస్‌పోర్సు స్టటుటరని మహారాష్ట్ర ప్రభుత్వం నేడొక మెంటు ప్రెకటనలో తెలియజేసింది. ప్రకటనలో తెలియజేసింది.

హైదరాబాదు టెలిఫోన్ డిస్ట్రిక్ట్

హైదరాబాదు మరియు గుంటూరుల మధ్య చందాదారు నేరుగా డయలింగ్ చేసుకొనే పద్ధతి

19-9-75 తేదీనుంచి హైదరాబాదు మరియు గుంటూరుల మధ్య చందాదారు నేరుగా డయలింగ్ చేసుకొనే సౌకర్యం ప్రారంభించ బడుతోంది.

ఎస్. టి. డి డయలింగ్ కోడ్

హైదరాబాదు నుండి గుంటూరుకు : '97'

గుంటూరు నుండి హైదరాబాదుకు : '92'

హైదరాబాదు చందాదారు '97' కుడయల్ చేసి తదుపరి గుంటూరు నెంబరుకు డయల్ చేయాలి. అదే విధంగా గుంటూరు చాందాదారు '92' కు డయల్‌చేసి తదుపరి హైదరాబాదు నెంబరుకు డయల్ చేయాలి. ఎస్.టి.డి. కోడ్ మరియు టెలిఫోను నెంబరును వెంటవెంటనే డయల్ చేయాలి. అన్ని అంకెలను డయల్ చేసిన తదుపరి మీరుడయల్ చేసిన నెంబరు నుండి మాట వినిపించటానికి 10 సెకండ్ల పాటు ఆలస్యం వుంటుంది.

మీటరింగ్:-

ఉదయం 8-00 మరియు రాత్రి 7-00 గంటల మధ్య.-	ప్రతి 6 సెకండ్లకు ఒక లోకల్ కాల్ రిజిస్టరు చేసుకొనబడును.
రాత్రి 7-00 మరియు ఉదయం 8-00 గంటల మధ్య -	ప్రతి 12 సెకండ్లకు ఒక లోకల్ కాల్ రిజిస్టరు చేసుకొనబడును.

ఎస్. టి. డి. కాల్ పూర్తియిన తదుపరి, చందాదారు టెలిఫోను రిసీవరును సక్రమంగా ఉంచి ఎస్. టి. డి. డిస్‌కనెక్ట్ అయిందీ లేనిదీ చెక్ చేసుకోవాలి.

ఏమైనా ఇబ్బంది కల్గిన ఎడలో వారు '182' (ఎస్.టి.డి. ఫిర్యాదులు) కు రింగ్ చేయవచ్చును.


మాన్యుయల్ బ్రంక్ కాల్ సర్వీసులు యదాతథంగా కొనసాగుతాయి. మరియు చందాదారు అట్టి కాల్స్‌ను ఎప్పటివలె '180' నెంబరుపై బుక్ చేసుకొనవచ్చును.


డిస్ట్రిక్ట్ మేనేజర్ టెలిఫోన్స్
హైదరాబాదు


ఆంధ్రప్రదేశ్ అంతటా

జిల్లాలవారీగా మా ఉత్పత్తులకు డీలర్లు కావలెను

Manju®
ELECTRIC MOTORS
IS 325
CERTIFIED







For Particulars Please Contact our BRANCH
MANJU ELECTRICAL INDUSTRIES PRIVATE LIMITED
2140 Hill Street (Mahan Kali Street) Secunderabad 500003
FACTORY Pollachi Road, COIMBATORE-641021 INDIA

MANJU 101

రాజేంద్రప్రసాద్ సేకరించిన అమూల్య గ్రంథాలు ధ్వంసం

పాట్నా వరదలవల్ల సదాఖత్ ఆశ్రమానికి భారీనష్టం

పాట్నా, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

దొరిదావ్వేవతి స్వర్గీయ రాజేంద్ర ప్రసాద్ సేకరించిన అరుదైన మూడు వందల గ్రంథాలు వరదనీటి పాలైనాయి. స్థానిక రాజేంద్ర ప్రసాద్ స్మారక సదాఖత్ ఆశ్రమంలోనికి గతనెల 25 వతేదీన వరదనీరు ప్రవేశించి అపురూపమైన ఈ గ్రంథాలలో కొన్ని ధ్వంసంకాగా, కొన్ని కొట్టుకుపోయాయి.

వరదలవల్ల ఈ స్మారక ఆశ్రమానికి తిరిగి చక్కదిద్దుకోలేనంత నష్టం వాటిల్లినదని ఆశ్రమం కార్యదర్శి శ్రీ కె. ఎన్. సాహే చెప్పారు.

బాబూరాజేంద్రప్రసాద్‌కు నేపాల్ రాజు బహూకరించిన ఒకపూలకుండీ, రాష్ట్రాంగ సంబంధమైన చిత్రాలపై పంతకం పెట్టవలసిన అరుదైన సందర్భాలలో బాబూరాజేంద్రప్రసాద్ తరించిన షేర్వాణీ కూడా ఈ వరదనీటికి కొట్టుకు పోయాయి.

సర్వీస్ కమిషన్ అధికారులు నల్లురికి ఉద్వాసన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో 60 నుండి 55 సంవత్సరాల వయస్సుగలిగిన నలుగురు అధికారుల కేసులను పరిశీలించి వారిని ఏదవీ విరమణ చేయించి నట్లు అధికారులు విన్న ఒక ప్రకటనలో తెలియ చేశారు. వారిలో ఇదరు గెజిటెడ్ అధికారులు కూడా ఉన్నారు.

రైల్వేలలో 10మందిరిక్రియిట్‌మెంట్

రైల్వేలలో మొతం 10 మంది మొదటి తరగతి అధికారులను, ఏడుగురు రెండవ తరగతి అధికారులను నిర్బంధంగా వదవీ విరమణ చేయించారు.

అంతేకాక మరో ఆరుగురు మొదటి తరగతి అధికారులలో కొందరి ప్రమోషనులను రద్దుచేసి పూర్వపు ఉద్యోగాలకు పంపించడంగాని, వదవీవిరమణకోసం ముందుగా కలపు తీసుకొమ్మనడం గాని జరిగిందని రైల్వే అధికారులు చెప్పారు.

వదవీ విరమణ చేయించిన వారిలో దక్షిణ మధ్యరైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీరు, శ్రీ కె.ఎస్. రైనా ఉన్నారు.

లంచం తీసుకుంటుండగా శంఖవరం సమితి మేనేజర్, సుమాస్తా అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ)

యల్లేశ్వరంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల హైస్కూలుటీచర్ నుండి తూర్పు గోదావరి జిల్లా శంఖవరం పంచాయతీ సమితి మేనేజర్, గుమాస్తా 50 రూపాయల వంతున లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకొన్నారు.

